

చెప్పకుండా వుంటుందనుకోలేదు. నాలో నేనే బాధపడుతున్నాను. మీరు వెళ్ళిన తరువాత వేరొకరు నన్ను వుపయోగించుకుందామని చూస్తుంటారు. వారి చేతుల క్రింద పని చేయమంటారు. మీతో అలవాటుపడిన నేను క్రొత్తవాళ్ళకి క్రొత్తగానే వుంటాను. అందుకనే మొదట్లో కొంత యిబ్బంది పెడతాను. నేను యిబ్బంది పడతాను. సరిగా సహకరించను. కానీ ఏం చేస్తాను. నా విధ్యుక్తధర్మాన్ని గుర్తుకు తెచ్చుకొని నేనే వాళ్ళకి ఒగ్గి సర్దుకుపోతాను. ఎందు చేతనంటే అందరితో సహకరించడం నా విధి, ధర్మం, పని. సహకరించక పోతే నాకు బ్రతుకులేదు. ఈ జీవితం యిలాగే ముగుస్తుంది. నేను ఎక్కడవున్నా నాతో స్నేహాన్ని చేసిన మిమ్మలను మాత్రం మరచిపోలేను. అలాగే మీరు కూడా నన్ను మరచిపోరని, మరువలేరని భావిస్తూ, మరువరాదని ప్రార్తిస్తూ మరువలేని అనుభూతితో మీ అభిమానాన్ని, ఆదరాన్ని ఎల్లప్పుడూ మనసులోనే దాచుకుంటూ నెమరువేసుకుంటూ, మీరు ఎప్పుడు ఏ అవసరమైనప్పుడైనా వచ్చినా, నేను మీకు సహకరిస్తానని మనవి చేసుకుంటూ, మీ యశస్సును కోరే మీ అభిమానిని, నేస్తాన్ని అయిన

మీ

టైపురైటర్





# నాకథ ఇది

## -పి.యస్.వి.వి. సుబ్రహ్మణ్యం

ప్రియమైన...కి,

హృదయపూర్వక అభివందనలు. మీరు నన్నువిడచి పెడుతున్నందుకు బాధపడాలో లేక ఆనందించాలో తెలియడం లేదు. ఎక్కడవున్నానైనా, మీ అభివృద్ధి కోరుకుంటున్నా. నాకేసి ఎంతమంది చూసినా, నేనుమాత్రం మీ వైపే చూస్తూ, మీ చేతుల్క్రింద నలుగుతూ మీకు నమ్రతకలిగి, మీరు నన్ను ఎలా వుపయోగించుకుంటే అలా వుపయోగపడతాను. నాతో అనుబంధం పెంచుకున్న మీరు నన్ను విడచి పోతున్నారు. మీరు అదృష్టవంతులే. నాదే దురదృష్టం. ఎందుకంటే నేను ఎవరితో అనుబంధం పెంచుకున్నా, పెరిగిన అనుబంధం శాశ్వతంగా వుండక మధ్యలోనే తెగిపోతుంది. నేను మాత్రం యిలాగే తీపి గుర్తులు నెమరువేసుకుంటూ వుండిపోతాను. నేను మాత్రం మిమ్మల్ని మరువలేను. అందుకనే మీరు ఎప్పుడు నా దగ్గరకు వచ్చి పలకరించినా, నేను పలుకుతాను. మీరుమాత్రం వున్నతస్థాయికి వెళ్ళే కొలదీ నన్ను మరచిపోతుంటారు. మీరు వున్నత స్థాయిలోనికి నన్ను వదిలి వెళ్ళిపోయారు. అందరితో వెళ్ళివస్తానని చెప్పారు. కాని నాతోమాత్రం చెప్పలేదు. కారణం ఏమిటో తెలియదు. అలాగే అందరూ మీకు వీడ్కోలు చెప్పారు. నాకు కూడా వీడ్కోలు చెప్పాలనే వున్నా చెప్పలేను. నాకు భాషరాదు. ఇంతటి అనుబంధాన్ని తెంచుకుపోతున్న మీకు చెప్పాలని లేనప్పుడు నాకు మాత్రం ఏమిటి? అందరికీ సహాయం చేయడం, అందరితో సహకరించడం నా విధి. కాబట్టి సహకరిస్తుంటాను. ఎవరితో రాగబంధం పెంచుకోకూడదని అనుకుంటాను కాని నాలో వుండే పెద్ద లోపం నాతో కలసి వుండేవాళ్ళతో నేను కూడా కలసిపోయి వాళ్ళతో సహాయ సహకారాలు పంచుకోవడం. మీరు అందరితో చెప్పారుగాని, నాతో చెప్పలేదు. నేను చేసిన తప్పేమిటి? నాపై మీకు కోపం, కసి వుండవచ్చు. ఇక జన్మలో నా ముఖం చూడకూడదని అనిపించి వుండవచ్చు. దానికి కారణం కొన్ని కొన్ని సందర్భాలలో నేను మీకు బాధ కలిగించడం, మీతో సహకరించకపోవడం, మీకు ఎదురు తిరగడం, మిమ్ములను యిబ్బంది పెట్టడం. తద్వారా మీ అధికారుల నుండి, మీ తోటి వారినుండి సమస్యలు రావడం కావచ్చు. కాని ఏం చేయను? ప్రకృతి సిద్ధమైన గుణం కొలది మిమ్ములను యిబ్బంది పెట్టి, బాధపెట్టి వుండవచ్చు. ఒక విధంగా ఆలోచిస్తే, దానికి మీరు కూడా కొంత కారణం కావచ్చు. మీతో అంతలా సహకరించే నా బాగోగులు చూడవలసిన బాధ్యత మీకు కూడా వుంది కదా. నా గురించి శ్రద్ధ తీసుకొని నన్ను సరిగా గమనిస్తుంటే మిమ్మల్ని బాధపెట్టి వుండకపోవచ్చు. అయినా పాతక్షణను లోపల పెట్టుకొని నన్ను మరచి అలా వెళ్ళిపోవడం సబబు కాదు. నేనుమాత్రం ఏమి చేయను. మీకులేని అభిమానం నాకు మాత్రం ఎందుకులే అని వూరుకున్నా. అభిమానం, బాధ వున్నా వూరుకోలేను. అలా అని ఎవరితో చెప్పుకోలేను. నాలో నేనే బాధపడుతూ వుంటాను. మీ మృదువైన చేతులు నన్ను తాకుతుంటే మీ మనసు యింతకన్నా ఎంతో మృదు మధురంగా వుంటుందనుకున్నాను. కాని యింత కఠినంగా నాతో మాట మాత్రమైనా